## పేదలకు భరోసా సీఎంఆర్ఎఫ్



లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

**అల్వాల్ జూన్ 21:** నిరు పేదలకు సీఎం సహాయ నిధి భరోసా ఇస్తుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం కార్పొరేటర్‌తో కలిసి అల్వాల్ డివిజన్‌కు చెందిన మాల ప్రకాష్ వినయ్ రూ.15500, జీవన్ ప్రసాద్ రూ.18,500, ముత్యాలమ్మ రూ.25500, వెంకటేష్ రూ.9500, వెంకటరమణ కాలనీకి వెంకటరమణ రూ.31500, చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిశోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిశోర్ గౌడ్, చరణ్ గిరి, యాదగిరి, మోసిన్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## కీలక పదవుల్లో భారతీయులు



విద్యార్థినికి పట్టాను అందజేస్తున్న మాజీ మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, జూన్ 21: ప్రపంచంలో భారతీయులకు మంచి డిమాండ్ ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో 14వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 145 కోట్ల జనాభా ఉన్న దేశంలో అత్యధిక మంది యువకులు ఉన్నారన్నారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మనదేనన్నారు. ప్రపంచ స్థాయి సంస్థల్లో భారతీయులు కీలక స్థానాల్లో ఉన్నారన్నారు. ఇది అంకితభావం, కృషి, విలువైన నైపుణ్యాలు కలిగి ఉండటం వల్లే సాధ్యమైందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి విద్యా సంస్థల డైరెక్టర్ ఎండీ మహేందర్ రెడ్డి, డైరెక్టర్ శాలినీ, ప్రిన్సిపాల్ మాధవీలత, ప్లేస్‌మెంట్ అధికారి బీవీఎస్పీ పవన్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డీఆర్వోకు సమ్మె నోటీసులు

**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 21:** జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. శనివారం సమ్మె నోటీసులను జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య యోగం



చర్లపల్లి: కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈసీఐఎల్‌లో నిర్వహించిన యోగా శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఈసీఐఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్‌కుమార్, ఉద్యోగులు



మేడ్చల్: మల్లారెడ్డి యూనివర్సిటీలో యోగా దినోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి మల్లారెడ్డి ,విద్యార్థులు



మల్లాపూర్ : మల్లాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో యోగాడేలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, జె. ప్రభుదాస్. బీఆర్ఎస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**జోన్‌బృందం:** యోగా దినోత్సవాన్ని మేడ్చల్, ఉప్పల్,మల్కాజిగిరి నియోజకవర్గాల పరిధిలో శనివారం ఘనంగా నిర్వహించారు. యోగా క్లబ్‌లు, యోగా సాధకుల ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యా సంస్థల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించి, యోగ సాధన ప్రాముఖ్యతను వివరించారు. దైనందిక జీవితంలో యోగ ఆచరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. సూర్య నమస్కారాలు, ప్రాణాయామంపై శిక్షణనిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.



రామంతాపూర్ గోఖలేనగర్‌లోని యోగాడేలో పాల్గొన్న కార్పొరేటర్ చేతన.



జవహర్‌నగర్: దమ్మాయిగూడలో యోగాసనాలు వేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ కావ్య




నేరేడ్‌మెట్: వాజ్‌పెయినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ



కాప్రా సర్కిల్ కార్యాలయం ఆవరణలో యోగా చేస్తున్న డిప్యూటీ కమిషనర్ జగన్ , శానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది



శామీర్‌పేట : ఆలియాబాద్‌లో యోగా దినోత్సవంలో పాల్గొన్న సాధకులు



పీర్జాదిగూడ: ప్రభుత్వ పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



మేడ్చల్ కలెక్టర్:కలెక్టరేట్‌లో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఉమాగౌరి ఆధ్వర్యంలో యోగా చేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది, ఉద్యోగులు



మేడ్చల్: యోగ సాధన గురించి విద్యార్థులకు వివరిస్తున్న గురువు




చర్లపల్లి: చర్లపల్లి కేంద్ర కారాగారంలో యోగాపై జైలు అధికారులు, ఖైదీలతో కలిసి ప్రతిజ్ఞ చేయిస్తున్న రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా తదితరులు



పోచారం: నారపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యోగా శిక్షణ ఇస్తున్న మాజీ కౌన్సిలర్ మమత జగన్‌మోహన్ రెడ్డి.



ఘట్ కేసర్ గురుకుల కళాశాల మైదానంలో యోగా చేస్తున్న ఘట్‌కేసర్ నాయకులు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



కేఎల్‌రెడ్డినగర్‌లో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కలిసి భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


**మల్లాపూర్, జూన్ 21 :** మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలోని రెండో అంతస్తులో నిర్మించిన సమావేశపు ప్రాంగణాన్ని శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సమావేశం గదులను నిర్మించడంతో కుల సంఘాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అదే విధంగా డివిజన్ పరిధిలోని కేఎల్‌రెడ్డినగర్‌లో 14 లక్షలతో, సీసీ రోడ్డు పనులు, 9 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ, స్రవంతి, జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, కుల సంఘాల నాయకులు,నేతలు ఉన్నారు.

## జయశంకర్ సార్ ఆశయాలను నెరవేరుస్తాం



క్యాంప్ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ,పార్టీ శ్రేణులు

**మల్కాజిగిరి, జూన్ 21:** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్ పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. మల్కాజిగిరి చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, మురుగేష్, ఉపేందర్, నర్సింగ్, ఖలీల్, రాములు, కృష్ణ గౌడ్, ఏస్ నర్సింగ్, బాబురావు, సైదుల్, కృష్ణ, ఉస్మాన్, పాల్గొన్నారు.



మేడ్చల్: మున్సిపల్ పరిధిలోని జయశంకర్ చౌరస్తాలో సారు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు మల్లేష్ గౌడ్, ప్రవీణ్, కొండల్ రెడ్డి, సాయి, సత్యపాల్ రెడ్డి, యాదగిరి, కేశవరెడ్డి, ఎల్లం, మహిపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి. సంజీవరావు



అల్వాల్‌లో జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్.జేఏసీ నాయకులు లక్ష్మయ్య, నారాయణ, రాష్ట్ర ఫోరం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసు వ్యవస్థకు వన్నె తేవాలి



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఐజీ రమేశ్, అధికారులు



శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లకు బహుమతులను ప్రదానం చేస్తున్న ఐజీ రమేశ్

**మేడ్చల్, జూన్ 21:** పోలీసు వ్యవస్థకు వన్నె తెచ్చేలా విధులు నిర్వహించాలని శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లకు ఐజీ రమేశ్ సూచించారు.మేడ్చల్ పోలీస్ శిక్షణా కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 82 మంది కానిస్టేబుళ్లకు శనివారం పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉందన్నారు. కొత్త విధుల్లోకి వస్తున్న కానిస్టేబుళ్లు శిక్షణా సమయంలో నేర్చుకున్న నైపుణ్యాలు, క్రమ శిక్షణను విధి నిర్వహణలో అమలు చేయాలన్నారు. నిజాయితీగా విధులు నిర్వహించి, బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. శిక్షణా కేంద్రం, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. శిక్షణతో కానిస్టేబుళ్లను తీర్చిదిద్దిన పోలీసు శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ మధుకర్ స్వామి, అధికారులు, సిబ్బంది ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపల్ మధుకర్ స్వామి, పీటీవో రాజేష్, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి, పోలీసు అధికారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు

**మల్కాజిగిరి:** బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో వెంకటపురం డివిజన్ అశోక్‌నగర్ బస్తీలో కమ్యూనిటీ హాల్ ప్రజల వినియోగంలోనికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని శనివారం కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న కార్పొరేటర్ సబితా కిశోర్, నాయకులు అనిల్ కిశోర్, బస్తీవాసులు శంకర్, బాలు, భగవాన్, విగ్నేష్, దినేష్, ఆషారాణి, వసుంధర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బోలెరో వాహనం దగ్ధం..తప్పిన ప్రమాదం

**మేడ్చల్, జూన్ 21:** నడిరోడ్డుపై బోలెరో వాహనం దగ్ధమైన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గిర్మాపూర్ శివారులో రాయిలాపూర్-గౌడవెల్లి దారిలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం...నూతన్‌కల్ నుంచి దేవరయాంజాల్‌కు బోలెరో వాహనంలో శీతల గిడ్డంగి నుంచి వాహన యజమాని విత్తనాలను సరఫరా చేస్తున్నాడు. శుక్రవారం నుంచి నిరంతరాయంగా వాహనాన్ని నడుపుతున్నాడు. దీంతో వాహనం ఇంజన్ అధిక వేడికి లోనై షార్ట్‌సర్క్యూట్ జరిగి, మంటలు చెలరేగాయి. కొద్ది సేపట్లో మంటలు వాహనం మొత్తం వ్యాపించి, పూర్తిగా దగ్ధమైంది. డ్రైవర్ అప్రమత్తమై వాహనం పూర్తిగా దగ్ధం కాకముందే పక్కకు తప్పుకున్నాడు. దీంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు.

## నర్సింహారెడ్డి కళాశాలకు సీఎస్ఐ పురస్కారాలు

**మేడ్చల్, జూన్ 21 :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు సీఎస్ఐ(కంప్యూటర్ సైన్స్ ఆఫ్ ఇండియా) హైదరాబాద్ చాప్టర్ పురస్కారాలు లభించాయి. పరిశోధన, ఆవిష్కరణ, విద్యారంగ, సామాజిక సేవలను ప్రోత్సహించే లక్ష్యంతో సీఎస్ఐ పురస్కారాలను అందజేస్తుంది. అందులో భాగంగా ప్రకటించిన పురస్కారాల్లో ఉత్తమ యాజమాన్యం విభాగానికి నర్సింహారెడ్డి కళాశాల చైర్మన్ జక్కుల నరసింహారెడ్డి, త్రిశూల్ రెడ్డి, త్రిలోక్ రెడ్డిలకు, ఉత్తమ ప్రిన్సిపాల్ విభాగానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లోకనాథం, ఉత్తమ స్టూడెంట్ కౌన్సిలర్ విభాగానికి డాక్టర్ శ్రీనివాస్ రావు ఎంపికయ్యారు. వారికి అనురాగ్ యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ పరిశోధన, అభివృద్ధి విభాగం డైరెక్టర్ చెన్నకేశవ రెడ్డి, మైక్రోసాఫ్ట్ సీనియర్ డైరెక్టర్పి. భరత్ కుమార్ పురస్కారాలను అందజేశారు.

## కారు ఢీకొని గుర్తుతెలియని వృద్ధురాలు మృతి

**మల్కాజిగిరి, జూన్ 21:** కారు ఢీకొని వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గుర్తు తెలియని వృద్ధురాలు (60) శనివారం మధ్యాహ్నం భిక్షాటన చేసి యాదవనగర్ మూలమలుపు దగ్గర కూర్చుంది. అటుగా వేగంగా వచ్చిన కారు ఆమెను ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలిని చికిత్స కోసం గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి విక్రేతలు అరెస్టు

**మేడ్చల్, జూన్ 21:** గంజాయి విక్రయిస్తున్న ఐదుగురిని ఎస్వోటీ పోలీసులు గురువారం రాత్రి పట్టుకున్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మునీరాబాద్ గ్రామ శివాజీ విగ్రహం వద్ద ఐదుగురు గంజాయి విక్రయిస్తున్నట్టు వచ్చిన విశ్వసనీయ సమాచారంతో ఎస్వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఒరిస్సా, బిహార్‌కు చెందిన ఐదుగురు 2.5 కిలోల గంజాయి విక్రయిస్తూ పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకొని మేడ్చల్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మేడ్చల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రక్కు బోల్తా..ఒకరి మృతి, ఐదుగురికి గాయాలు

ఘట్‌కేసర్, జూన్ 21: ఔటర్ రింగ్ రోడ్డుపై ట్రక్కు బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, ఐదుగురికి గాయాలైన ఘటన ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శనివారం జరిగింది. ఇన్ స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. ఘట్‌కేసర్‌లోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ 9 సమీపంలో మేడ్చల్ నుంచి పెద్దఅంబర్‌పేట్ వైపు గాజుపలకల లోడుతో వెళ్తున్న ట్రక్కు టైరు పగిలింది. దీంతో అదుపుతప్పి బోల్తా కొట్టగా అందులో ప్రయాణిస్తున్న ఒడిస్సాకు చెందిన రవి(25) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి పాశ్వాన్ కుమార్ తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఘట్‌కేసర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గాయాలైన వారిని దవాఖానకు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాలనీలో సీసీ రోడ్లు వేయాలి

**ఉప్పల్ , జూన్ 21:** నాచారం రాఘవేంద్రనగర్‌లోని చర్చి బాలయ్య స్ట్రీట్‌లో సీసీరోడ్లు అధ్వానంగా ఉన్నాయని, నూతన సీసీ రోడ్లు వేయాలని కాలనీవాసులు శనివారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ త్వరలో సీసీ రోడ్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్, కట్టబుచ్చన్న గౌడ్, ఖాదర్, సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జి శ్రీదేవిని కలిసిన కలెక్టర్



జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎన్. శ్రీదేవికి మొక్కను అందజేస్తున్న కలెక్టర్ మను చౌదరి


**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 21:** జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎన్. శ్రీదేవిని జిల్లా కలెక్టర్ మను చౌదరి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ అడిషనల్ జిల్లా జడ్జి తిరుపతి, 3వ అడిషనల్ జిల్లా జడ్జి ఎం.వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## నిప్పంటించుకొని వ్యక్తి ఆత్మహత్య

**పోచారం,జూన్21:** నిప్పంటించుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన పోచారం మున్సిపాలిటీ వెంకటాపురంలోని డబుల్‌బెడ్‌రూం కాలనీలో శనివారం జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.. కాలనీలో నివాసం ఉంటున్న కిశోర్ (38) గత కొంగ కాలంగా మద్యానికి బానిసవడంతో అనారోగ్యం పాలైయ్యాడు. ఈనెల 20న ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా వంట గదిలోకి వెళ్లి గ్యాస్‌తో నిప్పటించుకున్నాడు. ఇది గమనించి కుటుంబ సభ్యులు అతన్ని దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పరిశోధనల ప్రాధాన్యతపై విద్యాబోధన చేయాలి

**ఘట్ కేసర్, జూన్ 21:** సెమీ కండక్టర్ రంగంలో జరుగుతున్న మార్పులు, డిజైన్ టెక్నాలజీ అభివృద్ధి, పరిశోధనల ప్రాధాన్యతలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి విద్యాబోధన చేయాలని మధ్యప్రదేశ్ రాష్ట్రం మంగళయాతన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నాగ కిశోర్ అనారు. ఘట్‌కేసర్‌లోని సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలలో వారం రోజులుగా జరుగుతున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలల నుంచి పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న 60 మంది ఉపాధ్యాయులకు ధ్రువపత్రాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రమణారెడ్డి, డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ జానకిరాములు, డీన్ శివకేశవ రెడ్డి, కన్వీనర్ శశిధర్, కో ఆర్డినేటర్ వంశీకృష్ణ, కో-కో ఆర్డినేటర్ వినయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.



సంస్కృతికళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ నాగకిశోర్